


TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్   సంపుటి : 03   సంచిక : 79   ఎడిటర్ : జి.రాజేష్   సోమవారం 15 జూన్ 2026   పేజీలు : 6   వెల రూ. 4.00




# పెట్టుబడులే లక్ష్యంగా

## సింగపూర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు

- **సింగపూర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **నేడు ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ**
- **దిగ్గజ వ్యాపార సంస్థలతోనూ సమావేశాలు**
- **రేపు వరల్డ్ సిటీస్ సమ్మిట్, సీఐఐ రోడ్‌షోకు హాజరు**
- **ఏపీలోని అవకాశాలు, ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాల గురించి వివరించనున్న సీఎం**

అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను ఒప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సింగపూర్ పర్యటనకు వెళ్లారు. దిగ్గజ వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస సమావేశాలు కానున్నారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు వచ్చిన వెంటనే ఆమోదించడం, పరిశ్రమలు స్థాపించేవరకు అందిస్తున్న సహకారం గురించి సింగపూర్ ప్రభుత్వంతో పాటు వాణిజ్య, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలకు ముఖ్యమంత్రి వివరించనున్నారు. సోమవారం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తోనూ, పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమవుతారు. మంగళవారం వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లోనూ, సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ పాల్గొంటారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో వాణిజ్య, పారిశ్రామిక దిగ్గజ సంస్థలతో 'వన్ టు వన్' సమావేశాలు నిర్వహించనున్నారు. సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, సహజ వనరులు, ఎలక్ట్రానిక్ రంగ పరిశ్రమలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రోత్సాహకం వంటి అంశాల గురించి సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య దిగ్గజ సంస్థలకు సీఎం వివరించనున్నారు. ప్రధానంగా బ్లాక్ చెయిన్ ఆర్థిక సంస్థలకు రాష్ట్రం గమ్యస్థానమని తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గడచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామిక, వాణిజ్య పెట్టుబడుల గురించి అక్కడి సంస్థలకు సీఎం వివరించనున్నారు.

# రాగల నాలుగు రోజులు వాన గండం

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ అలర్ట్
- పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం



హైదరాబాద్, **ఐఎన్‌బిటైమ్స్**

తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణలోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో రాగల మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు అలర్టు జారీ చేసింది.రాష్ట్ర రాజధాని హైదరాబాద్తో పాటు రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు నెమ్మదిగా కదులుతున్నాయని, రాబోయే నాలుగైదు రోజుల్లో ఇవి రాష్ట్రమంతటా

మిగతా 2లో

# వరి వద్దు.. తక్కువ నీటి పంటలే ముద్దు

- **రైతన్నలకు అలర్ట్.. జూలై, ఆగస్టుల్లో ఎల్‌నినో ముప్పు**
- **ప్రత్యామ్నాయ సాగుకే మొగ్గు చూపండి**
- **ఎల్‌నినో ముప్పుపై మంత్రి తుమ్మల**




# సముద్ర తీరం వెంబడి తాటిచెట్లు



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**: రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం వెంబడి తాటిచెట్లు నాటాలని సంకల్పించినట్లు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన బీజేవైఎం రాష్ట్ర స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ.. తుఫాన్ల నుంచి రక్షణ, సముద్రతీరం కోతకు అడ్డుకట్ట, తాటి చెట్టును నమ్ముకుని జీవించే వర్గాలకు ఉపాధి అనే ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇక.. దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని మాధవ్ పిలుపునిచ్చారు. 'నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకెళుతోంది..

ఆ దిశగా యువతను సమీకరించాల్సిన బాధ్యత బీజేవైఎంపై ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇవన్నీ ప్రజలకు వివరించాలి' అని అన్నారు.




## రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలన్ననే తమ సంకల్పం..

- కేటీఆర్‌ను కలిసి రాజకీయాల్లోకి వస్తామన్న జెన్‌జీలు
- స్వాగతించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- భవిష్యత్‌పైకొత్త ఆశలు చిగురిస్తున్నాయి


మిగతా 2లో

# అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం




అమెరికా , **ఐఎన్‌బిటైమ్స్** కొన్ని నెలల పాటు ప్రపంచాన్ని కలవర పెట్టిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ఎట్టకేలకు చెక్ పడింది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఎలాంటి సుంకం లేకుండా హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుంది చెప్పారు. ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని సైన్యాన్ని ఆదేశించానని కూడా తెలిపారు. అమెరికా నావికా దళ దిగ్బంధనం కూడా తొలగిస్తున్నట్టు చెప్పారు. 'షిప్‌ల ఇంజన్లను స్టార్ట్ చేయండి, ఆయిల్ తరలించండి' అంటూ ఉత్సాహంగా పిలుపుని చ్చారు.ఈ పరిణా మాలపై ఇరాన్ కూడా స్పందిం చింది. అమెరికాతో అవగా హన ఒప్పందం కుదిరిందని ప్రకటించింది. యుద్ధం ముగిం చేందుకు ఒప్పందం కుదిరిందని తెలిపింది. ఇరాన్ డిప్యూటీ విదేశాంగ శాఖ మంత్రి ఘరీబా బాదీ ఈ ప్రకటన చేశారు. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై సంతకాలు చేస్తామన్నారు. ఈ దిశగా దాదాపు 60 రోజుల పాటు చర్చలు జరిగాయని చెప్పారు. అయితే, డీల్ చేసుకున్నంత మాత్రాన శత్రువులను నమ్మినట్లు కాదని కూడా ఘరీబా బాదీ చెప్పారు.

# నేడే బడులుషురూ..




- స్కూల్ టైమింగ్స్‌కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు
- విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తొద్దు
- టీజీఎస్ ఆర్టీసీ ఎండీ స్పష్టమైన ఆదేశాలు

# టీమిండియాకు ఘోర అవమానం

పాకిస్తాన్ గీతం మొదట ఎలా ప్లే చేస్తారు?

ఐసీసీపై భగ్గుమంటున్న భారత అభిమానులు

జాతీయ గీతం విషయంలో ఐసీసీ నిర్లక్ష్యం



INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
సోమవారం 15- 06- 2026

# నా మాట ఎవరూ వినట్లేదు!..

## నిస్సహాయత వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 14వర్షాకాల సన్నద్ధతపై హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 9న కోర్ అర్బన్ రీజియన్‌లో కురిసిన వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. సైబరాబాద్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటాన్ని ప్రస్తావించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదని పేర్కొన్నారు. వర్షాల సన్నద్ధతపై జూన్ 1న సమీక్ష నిర్వహించి తాను స్వయంగా అనేక సూచనలు చేశానని గుర్తుచేశారు. అయినా అధికారులు తన మాట వినకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు.

జూన్ 9న వర్షం సమయంలో మున్సిపల్, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం లోపించిందని తెలిపారు. 'నేను చెప్తే వినరు, శాఖల మధ్య సమన్వయం లేదు, అధికారుల మధ్య సమన్వయం లేదు. ఇలా అయితే ఎలా?' అని ప్రశ్నించారు. వర్షాల సమయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బం దులు కలుగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలసత్వంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాల సమయంలో అన్నిశాఖల అధికారులు రోడ్లపైకి రావాల్సిందేనని, అవసరమైతే తాను కూడా రోడ్డుపైకి వస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సర్కార్ నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణసంకటంసర్కార్ నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కీలకమైన వర్షాకాలానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. 'ఎవరికి వారు యమునా తీరే' అన్నట్టుగా సీఎం పైపై సమీక్షలు చేయడం, మంత్రులెవరూ పట్టించుకోకపోవడం, ఇదే అదునుగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ డంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు భయానకంగా మా రాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై నీళ్లు నిలిచి, చెట్లు కూలి, విద్యుత్తు స్తంభాలు, వైర్లు తెగిపోయిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే విద్యుదాఘాతంతో ఆరుగురు మృత్యువాత పడ్డారు. శనివారం నగరంలో కురిసిన భారీ వర్షానికి చెట్లు విరిగిపడటంతో విద్యుత్తు తీగలు సైతం తెగిపోయాయి. దీంతో విద్యుత్తు షాక్‌కు గురై తండ్రి, కూతురు ప్రాణాలు విడిచారు. సంగారెడ్డిలో మరొకరు విద్యుత్తు షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయారు.

## రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలన్ననే తమ సంకల్పం..

హైదరాబాద్, జూన్ 14 రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలన్ననే తమ సంకల్పమని జెన్‌జీ యువతులు ముందుకొచ్చారు. నిత్యం పార్టీ కార్యకలాపాలతో రాజకీయ వాతావరణం ఉండే బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నలుగురు యువతులు రావడం, తమ ఆలోచనలను కేటీఆర్‌తో పంచుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో పాలిటీ, ఎకానమీ అండ్ ఫిలాసఫీ చదువుతున్న సరయు, నల్సార్ లా విద్యార్థిని లాస్య, సింబయాసిస్ స్కూల్ విద్యార్థిని రేవతి, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీలో బీకాం చదువుతున్న అశ్విని ఆదివారం ఉదయం కేటీఆర్‌ను కలిశారు. రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలనున్నదని చెప్పగా, ఇందుకు కేటీఆర్ సానుకూలంగా స్పందించి మీ రాజకీయ ప్రయాణంలో అండగా ఉంటానని భరోసానిచ్చారు.కొత్త ఆశలు చిగురిస్తున్నాయిజెన్‌జీ యువతలోని ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతపై వారికి ఉన్న ఆసక్తిని చూస్తుంటే భవిష్యత్‌పై కొత్త ఆశలు చిగురిస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కెరీర్ మాత్రమే లక్ష్యంగా జాబ్‌ల కోసం తపనపడే ఈ రోజుల్లో నలుగురు ఆడబిడ్డలు తనను కలిసి రాజకీయాల్లోకి వస్తామని ఆసక్తి చూపడంపై 'ఎక్స్' వేదికగా ఆనందం వ్యక్తంచేశారు. రాజకీయాసక్తితో తన వద్దకు వచ్చిన నలుగురిని చూసి ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. పార్టీ ఆఫీసులోని తన బృందంతో కలిసి పనిచేసేందుకు అవకాశం కల్పిస్తానని, వారి పొలిటికల్ జర్నీలో తగిన సూచనలు, మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. తమ భవిష్యత్ లక్ష్యాలే, రాజకీయాలపై దృక్పథాన్ని పంచుకున్న ఈ యువతులు పార్టీ కార్యాలయంలో గడిపిన సమయం తమకు ప్రేరణనిచ్చిందని స్పష్టంచేశారు. రాజకీయాల్లోకి కొత్త తరం వస్తేనే మార్పు వస్తుందని భావిస్తున్న తరుణంలో నలుగురు యువతుల సంకల్పం చూశాక గర్వంగా ఫీలవుతున్నానని చెప్పారు. కేటీఆర్‌తో మాట్లాడిన యువతులు త్వరలో తమ బృందంతో వచ్చి కలుస్తామని తెలిపారు. కేటీఆర్‌ను నేరుగా మాట్లాడటం, తమ ఆలోచనలను పంచుకోవడం గొప్పగా అనిపించిందని చెప్పారు.

## సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలు



జహీరాబాద్, జూన్ 14 : సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం రాయిపల్లి తాండ గ్రామ పంచాయతీ పరిధి పర్వతాపూర్ శివారులో అరుదైన ఖనిజనిక్షేపాలు ఉన్నట్టు కేంద్ర జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. ఈ భూముల్లో వెనేడియం, టైటానియం, అల్యూమినస్ లేటరైట్ నిక్షేపాలు ఉన్నట్టు సంబంధిత అధికారులు, నిపుణులు గుర్తించారు. ఈ ఖనిఖ నిక్షేపాలు ఎలక్ట్రిక్ బ్యాటరీలు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలతో పాటు ఇంధన నిల్వలకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సంబంధిత శాఖాధికారులు, నిపుణులు పలుమార్లు గ్రామాన్ని సందర్శించారు. సర్వే నంబర్ 5 నుంచి 48 వరకు ఉన్న 800 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ, పట్టా భూముల్లో ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సర్వే చేపట్టారు.

ఈ భూముల్లో 335.50 హెక్టార్ల విస్తీర్ణంలో 15.25 మిలియన్ టన్నుల వెనేడియం, 87 మిలియన్ టన్నుల అల్యూమినస్ లేటరైట్, టైటానియం నిక్షేపాలు ఉన్నట్టు నిపుణులు గుర్తించారు. జహీరాబాద్ పట్టణానికి అతి సమీపంలో పర్వతాపూర్ బ్లాక్ ఉండటం.. రవాణా, రోడ్డు, రైలు మర్గాలు దగ్గరగా ఉండడంతో పెట్టుబడిదారులకు కలిసివచ్చే అవకాశం ఉంటుందని కేంద్రం భావించింది. ఇటీవల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖనిజ నిక్షేపాలను వెలికితీయడంతో పాటు ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు రోడ్‌షో నిర్వహించారు. ఈ నెల 11న గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన గనుల వేలం పాటలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రాధాన్య బిడ్డర్‌గా పాల్గొని గనులను దక్కించుకుంది.

అరుదైన ఖనిజ నిక్షేపాలు.. పలు రంగాల్లో కీలక పాత్ర..

పర్వతాపూర్ శివారులో లభించే అరుదైన ఖనిజ నిక్షేపాలు పలు రంగాల్లో కీలక పాత్ర పోషించనున్నట్టు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. వెనేడియం స్టీల్ తయారీలో, ఉక్కు బలాన్ని పెంచేందుకు, బ్యాటరీల తయారీలో ఎంతగా దోహదపడనుందన్నారు. అల్యూమినస్ లేటరైట్ నిక్షేపాలు డిఫెన్స్ రంగం, ఎయిర్‌క్రాఫ్ట్, మిలటరీ ఆయుధాలు, రాకెట్ల తయారీలో ఉపయోగిస్తారని చెప్పారు.

## వరి వద్దు.. తక్కువ నీటి పంటలే ముద్దు

హైదరాబాద్, జూన్ 14 : రాష్ట్రంలోని రైతులు వరి పంటపై ఆధారపడకుండా కందులు, పెసలు, మినుములు, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. విత్తనాల కొరత తలెత్తకుండా ఈ ఖరీఫ్ సీజన్‌కు 87.49 లక్షల క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచామని, కందులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలు వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను జిల్లాల్లో ముందుగానే నిల్వ చేసినట్లు తెలిపారు. ఆదివారం ఖరీఫ్సీజన్పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ఏప్రిల్ నెలలోనే వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వాతావరణ శాఖ నిపుణులతో సమీక్ష నిర్వహించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా నమోదైనా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలను రూపొందించినట్లు పేర్కొన్నారు. రబీ సీజన్‌లో రైతుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో పలు మెరుగుదలలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా వారీగా డీలర్ల స్టాక్ నిర్వహణ, మండల మ్యాపింగ్ సదుపాయాలతో పాటు మీ సేవ కేంద్రాల ద్వారా కూడా ఎరువుల బుకింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. యాప్ వినియోగంతో ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీ తగ్గడంతో పాటు పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలల్లో ఎల్‌నినో ప్రభావం కనిపించే అవకాశం ఉన్నందున వ్యవసాయశాఖ ముందస్తుగా పంటల ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. వర్షపాతంలో అనిశ్చిత పరిస్థితులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతులకు సాంకేతిక సూచనలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయశాఖ సూచనలను పాటించాలని కోరారు. రైతులకు ఖచ్చితమైన, సమయానుకూలమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు వ్యవసాయ శాఖ "తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం అమలు చేస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా మండలాల వారీగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, గాలి వేగం తదితర వాతావరణ వివరాలు రైతులకు నేరుగా వాట్సాప్ సందేశాల ద్వారా చేరుతున్నాయని చెప్పారు. రైతులు విత్తనాలు వేయడం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ వంటి అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. వాతావరణ సలహా కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, ఇప్పటివరకు 18 జిల్లాల్లో 28 లక్షల మందికి పైగా రైతులకు వాతావరణ సమాచార సందేశాలు పంపించినట్లు చెప్పారు. 71 శాతం డెలివరీ రేటుతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పంట నష్టాలను తగ్గించడం లక్ష్యంగా ఇటువంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు వివరించారు.

## హెచ్‌ఎండీఏకు నిధుల గండం!..

### నిధుల సేకరణ ఆశలు గల్లంతు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 14 హైదరాబాద్ మహానగర అభివృద్ధికి నిధుల గండం ఏర్పడింది. అత్యంత కీలకమైన హెచ్ఎండీఏ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై పెట్టుకొన్న ఆశలు నీరుగారిపోతున్నాయి. నగరవ్యాప్తంగా మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున ప్రతిపాదనలు సిద్ధం చేసిన సంస్థ.. నిధుల్లేక పనులు చేపట్టలేకపోతున్నది. ఫలితం గా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో ఒక్క పనికూడా ముందు కు సాగడంలేదు. దీంతో విలువైన భూములను వేలం వేయడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం, పాలకవర్గం చూశాయి. కానీ, వివాదాలన్నీ ఆ భూములపై పడటంతో వాటి వేలంపై పెట్టుకొన్న ఆశలు చెల్లాచెదురవుతున్నాయి.

అత్యంత ఖరీదైన బంజారాహిల్స్ ప్రాంతంలోని ల్యాండ్ పూలింగ్, ఓపెన్ ప్లాట్ల వేలం ద్వారా ఏకంగా రూ.1,600 కోట్ల మేర నిధులను రాబట్టాలని భావించిన యం త్రాంగానికి అక్కడ నెలకొన్న భూ వివాదా లు తలనొప్పిగా మారాయి. న్యాయపరమైన చిక్కులు, టైటిల్ వివాదాలతో అనుకొన్న అంచనాలన్నీ తలకిందులు కావడంతో ఆ భూముల వేలాన్ని వాయిదా వేసింది. ఇప్పుడు వాటితో నిధుల సమీకరణ అసాధ్యమని అధికారిక వర్గాలే ప్రకటించుకుంటున్నాయి. నగరంలోని అత్యంత ఐకానిక్, డిమాండ్ ఉన్న బంజారాహిల్స్ రీజియన్ పరిధిలోని ప్రభుత్వ భూములను వేలం వేసి భారీగా నిధులు సమకూర్చుకోవాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రైవేట్ వ్యక్తులతో ముడిపడి ఉన్న కోర్టు కేసులు, యాజమా న్య హక్కుల వివాదాల వల్ల ఈ భూములను వేలం వేయడం సులువు కాదని అధికారులు తేల్చేశారు.

## రాగల నాలుగు రోజులు వాన గండం

విస్తరిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇవాళ, రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించింది. వాతావరణం అనుకూలించని కారణంగా ప్రజలు తమ దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మరోవైపు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లోనూ వర్షాలు తెగబాదుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తుండటంతో, వాతావరణ శాఖ తీవ్రతను బట్టి కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఏపీ వ్యాప్తంగా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది.

## నేడే బడులు షురూ..

హైదరాబాద్, జూన్ 14

వేసవి సెలవుల అనంతరం సోమవారం జూన్ 15 సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా 2026-27 విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా అన్ని రూట్లలో తగినన్ని స్కూల్ బస్సులను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్ని రీజియన్ లఅధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నూతన విద్యాసంవత్సరంలో మొత్తం 227 పనిదినాలు ఉన్నందున, విద్యార్థులు సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాలను సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని రీజియన్ల అధికారులు, డిపో మేనేజర్లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి రవాణా ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఎండీ సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల స్కూల్ టైమింగ్స్‌కు అనుగుణంగా బస్సు సర్వీసులను క్రమబద్ధీకరించాలని, గతంలో నడిపిన అన్ని స్కూల్ రూట్లను విధిగా పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు బస్సుల కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా, ఉదయం, సాయంత్రం వేళల్లో ఖచ్చితమైన సమయ పాలన పాటించాలని, అవసరమైన చోట అదనపు ట్రిప్పులు నడపాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఎండీ నాగిరెడ్డి ఆదేశించారు. ఇదిలా ఉండగా అటు ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలకు సైతం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్ల ప్రారంభానికి ముందే స్కూట్ బస్సు ఫిట్‌నెస్ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. స్కూల్ బస్సులు, వ్యాన్‌లను అన్నింటిలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులను నడిపే పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## టీమిండియాకు ఘోర అవమానం

న్యూ ఢిల్లీ, జూన్ 14 టి20 మహిళల ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ (ఐసీసీ ఉమెన్స్ ා20 వరల్డ్ జబజూ 2026 టోర్నమెంట్ ) నేపథ్యంలో ఇవాళ టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మహిళల జట్ల (పాకిస్తాన్ ఎం టీం ఇండియా క్లాష్ ) మధ్య బిగ్ ఫైట్ షురూ అయింది. ఎడ్జ్ బస్టన్ ( ఏడ్జభాస్టన్ , బిర్మింఘం ) వేదికగా ఈ రెండు జట్ల మధ్య ఫైట్ జరుగుతోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో టాస్ గెలిచిన టీమిండియా... మొదట బ్యాటింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో బ్యాటింగ్ కుదిగిన టీమిండియా, దాదాపు 50 పరుగులు పూర్తి చేస్తుంది. అయితే టాస్ ముగిసిన తర్వాత జాతీయ గీతాలాపన (నేషనల్ అంతెం ) సమయంలో టీమిండియాకు అవమానం ఎదురయింది. ఈ జాతీయ గీతం సమయంలో ఇండియాకు అన్యాయం చేస్తూ పాకిస్తాన్ జాతీయ గీతాన్ని మొదట ప్లే చేశారు. పాకిస్తాన్ జాతీయగీతం మొదట ప్లే చేసిన ఐసీసీ, ఆ తర్వాత ఇండియా ప్లేయర్లతో జాతీయ గీతం పాడించారు. దీంతో ఈ సంఘటనపై ఇండియన్ ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న బీసీసీఐ ( బీసీసీఐ ), టీమిండియాను కాదని.. పాకిస్తాన్ జాతీయ గీతం మొదట పాడిస్తారా ? అంటూ సీరియస్ అవుతున్నారు. టి20 మహిళల ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా టీమిండియా కు అవమానం జరిగింది. ఇండియా కంటే ముందే పాకిస్తాన్ జాతీయ గీతాన్ని ప్లే చేసింది ఐసీసీ. దీంతో ఈ విషయం హాట్ టాపిక్ అయింది. దీనిపై ఐసీసీని నిలదీస్తూ సోషల్ మీడియాలో ఇండియన్ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న టీమిండియా జాతీయ గీతాన్ని మొదటగా ప్రదర్శించకుండా.. పాకిస్తాన్ లాంటి ఉగ్రవాదుల జాతీయ గీతాన్ని మొట్టమొదట ఎలా వేస్తారని నిలదీస్తున్నారు. దీనిపై ఐసీసీ సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ఇక అటు పాకిస్తాన్ అభిమానులు మాత్రం సంబరాలు చేసుకుంటున్నారు. ఇండియాకు అవమానం జరిగిందని రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు.

## గురుకుల కిరాణా టెండర్లలో 200 కోట్ల గోల్‌మాల్!..

+బతీబఎబశ్రీ ාవఅఎవతీం ෳ హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : 'కేంద్రీకృత విధానం వల్ల అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు అందుబాటులోకి వస్తాయి. జవాబుదారీతనం ఉంటుంది. అందుకే కేంద్రీకృత విధానాన్ని అమలు చేస్తున్నాం' అని కాంగ్రెస్ సర్కార్ ఊదరగొడుతున్నది. కానీ ఆచరణలో అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొన్నది. గురుకుల కిరాణా సామాను టెండర్లలో అత్యంత తక్కువ ధరకు కాదు, బహిరంగ మార్కెట్‌లో, రిటైల్ ధర కంటే అత్యంత ఎక్కువ ధరకు సరుకులు కొనుగోలు చేస్తుండటం గమనార్హం. మొత్తంగా ఫుడ్ ప్రొవిజన్‌కు సంబంధించి 93 రకాల కిరాణా, క్లీనింగ్ తదితర వస్తువులకు రూ.761 కోట్లకు టెండర్లు ఖరారు చేయగా, బహిరంగ మార్కెట్‌తో పోల్చితే దాదాపు 200 కోట్లకు పైగా అత్యధికమని తేలుతుండటం గమనార్హం. టెండర్‌లో ఖరారు చేసిన ధరలను చూస్తే విస్మయం గొలిపే అనేక విషయాలు వెల్లడవుతున్నాయి.

డీపీసీల స్థానంలో పీఎంయూ

రాష్టంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలతోపాటు, సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా విద్యాలయాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఆయా సంస్థల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాల్సి ఉన్నది. బియ్యం ప్రభుత్వమే సరఫరా చేస్తుండగా, పాలు విజయ డెయిరీ ద్వారా సరఫరా అవుతాయి.




## హెల్తీ' పేర్లపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా.. ఆ 8 బ్రాండ్లకు నోటీసులు

నెస్లే ఇండియా సంస్థకు చెందిన మ్యాగీ న్యూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ ఇటీవల విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ(ఖీూూా×) అప్రమత్తమై నెస్లేను వివరణ కోరడం సహా.. ఆహార ఉత్పత్తులపై వినియోగదారులను తప్పుదారి పట్టించేలా ఉన్న వాణిజ్య, బ్రాండ్ పేర్లు, ఆరోగ్య సంబంధిత ప్రకటనలపై చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలో తాజాగా.. 8 ఆహార, వ్యాపార సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ఎక్స్ మీడియా వేదికగా వెల్లడించింది.ఎమామి హెల్తీ అండ్ టేస్టీ, హెల్త్ ఎయిడ్, ట్రూవీ, ది హెల్తీ ఫ్యాక్టరీ, హెల్తీ మాస్టర్, హెల్తీ ఛాయిస్, ప్లాన్ బీ, న్యూహెర్బ్స్‌లకు సదరు నోటీసులు పంపినట్టు ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. ఎమామీ హెల్తీ, ట్రూ విటమిన్, వీగన్ వంటి పేర్లతో వినియోగదారుల్లో ఉత్పత్తులపై ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాల భావన కలిగిస్తున్నారనే ఆరోపణలతో ఈ చర్యలకు ఉపక్రమించినట్టు స్పష్టం చేసింది. సదరు సంస్థలు ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపింది.ఇటీవల మార్కెట్లోకి వచ్చిన పలు ఆహార ఉత్పత్తులు, బ్రాండ్లు, ప్రచార వాదనలపై ఎఫ్ఎస్ఎస్ఏఐ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎమామి గ్రూప్‌నకు చెందిన హెల్తీ అండ్ టేస్టీ వంట నూనెల బ్రాండ్ పేరు, ప్లాన్ బీ సంస్థ వీగన్ అనుమతులు లేకుండానే చేస్తున్న ప్రచారం, న్యూ హెర్బ్స్ విక్రయిస్తున్న ట్రూ విటమిన్‌లపై అనుమానాలు లేవనెత్తింది.

## బరువు తగ్గే ప్రక్రియలో చాలా మందికి కనిపించే సంకేతాలు ఇవే..



బరువు తగ్గడం చాలా మందికి ప్రధాన ఫిట్‌నెస్ లక్ష్యం. అయితే ఇది ఒక్కరోజులో జరిగే ప్రక్రియ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, క్రమమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని దీర్ఘకాలం పాటించడం ద్వారా మాత్రమే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయి. ముఖ్యంగా బరువు తగ్గే ప్రయాణాన్ని కొత్తగా ప్రారంభించినవారిలో కొన్ని ఊహించని శారీరక మార్పులు కనిపిస్తాయి. ఇవి చాలాసార్లు ఆందోళన కలిగించినా, వాస్తవానికి శరీరం సరైన దిశలో మార్పులకు లోనవుతోందనే సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి.బరువు తగ్గే ప్రయత్నాలు ప్రారంభించిన కొద్ది రోజులకే కొందరికి పొట్ట ఉబ్బినట్లుగా లేదా శరీరం బరువుగా అనిపిస్తుంది. ఇది కొవ్వు పెరగడం వల్ల కాదు. వ్యాయామం ఎక్కువ చేయడం, పోషకాహారం తీసుకోవడం వల్ల కండరాల్లో గ్లైకోజెన్ నిల్వలు పెరుగుతాయి. గ్లైకోజెన్‌తోపాటు నీరు కూడా నిల్వ ఉండటంతో తాత్కాలికంగా శరీరం ఉబ్బినట్లుగా అనిపిస్తుంది.

**అధికమయ్యే ఆకలి..**

ఆహార పరిమితి పాటిస్తూ వ్యాయామం పెంచినప్పుడు సాధారణం కంటే ఎక్కువ ఆకలి వేయడం కూడా కనిపిస్తుంది. శరీరం ఎక్కువ శక్తిని వినియోగిస్తున్నందున అదనపు శక్తి అవసరమని సంకేతాలు పంపుతుంది. అందువల్ల ఆకలి పెరగడం ప్రయత్నాలు ఫలిస్తున్నాయని సూచించే ఒక సహజ ప్రతిస్పందనగా భావించవచ్చు. ప్రతిరోజూ బరువు కొలిచే అలవాటు ఉన్నవారు తూకంలో ఆకస్మిక మార్పులు గమనించవచ్చు. ఒకరోజు తగ్గిన బరువు మరుసటి రోజు పెరిగినట్లు కనిపిస్తుంది. అయితే ఇది నిజంగా కొవ్వు పెరగడం కాదు. నీటి నిల్వలు, ఉప్పు వినియోగం, హార్మోన్ల మార్పులు, ఒత్తిడి, నిద్ర వంటి అనేక అంశాలు తాత్కాలికంగా బరువును ప్రభావితం చేస్తాయి. కొంతకాలం తర్వాత వ్యాయామాలు ముందుకంటే సులభంగా అనిపించడం కూడా మంచి సంకేతమే. ఎక్కువ బరువులు ఎత్తగలగడం, ఎక్కువసేపు వ్యాయామం చేయగలగడం లేదా త్వరగా కోలుకోవడం వంటి మార్పులు కండరాలు బలపడుతున్నాయని సూచిస్తాయి. ఇది దీర్ఘకాలంలో శరీర ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**క్రమంగా తగ్గే నడుము చుట్టుకొలత..**

బరువు తగ్గే ప్రక్రియలో నడుము చుట్టుకొలత క్రమంగా తగ్గుతుంది. ఈ మార్పు రోజువారీగా కనిపించకపోయినా, కొన్ని వారాలు లేదా నెలల వ్యవధిలో పరిశీలిస్తే స్పష్టమైన పురోగతి కనిపిస్తుంది. తూకం సంఖ్యలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల చాలామంది ఈ ముఖ్యమైన మార్పును గుర్తించలేరు. బరువు తగ్గడంలో స్థిరత్వం అత్యంత కీలకం.



## ప్రసవానంతరం చాలా మంది మహిళల్లో పెరుగుతున్న టైప్ 2 డయాబెటీస్ సమస్య.. నిపుణులు ఏమంటున్నారు..?

ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువ మహిళల్లో ఈ వ్యాధి మరింత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఒకప్పుడు వృద్ధాప్యంలో ఎక్కువగా కనిపించే వ్యాధిగా భావించిన టైప్-2 డయాబెటిస్ ఇప్పుడు యువతను, ముఖ్యంగా 40 ఏళ్లలోపు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చిన్న వయస్సులోనే ఈ వ్యాధి సోకితే గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలు త్వరగా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇటీవల విడుదలైన అధ్యయన నివేదిక ప్రకారం 2017 నుంచి 2024 మధ్య 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 మధుమేహం నిర్ధారణలు 47 శాతం పెరిగాయి. అదే సమయంలో 40 నుంచి 79 ఏళ్ల వయస్సు కలిగిన మహిళల్లో ఈ పెరుగుదల 22 శాతంగా నమోదైంది.

## మరింత ఎక్కువగా రష్యా చమురు.. మేలో గణనీయంగా పెరిగిన దిగుమతులు..

రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు మే నెలలో గణనీయంగా పెరిగాయి. మే నెలలో రష్యా నుంచి మొత్తంగా 5.8 బిలియన్ యూరోల విలువైన చమురు, బొగ్గును భారత్ కొనుగోలు చేసినట్టు ఐరోపాకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చి ఎనర్జీ అండ్ క్లీన్ నివేదిక వెల్లడించింది. మే నెలలో రష్యా నుంచి అత్యధిక చమురును కొనుగోలు చేసిన రెండో దేశంగా భారత్ నిలిచింది

ఏప్రిల్ నెలతో పోల్చితే మే నెలలో రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు 21 శాతం మేర పెరిగాయి. వడినార్ రిఫైనరీ కొనుగోళ్లు 36 శాతం, జామ్‌నగర్ రిఫైనరీ కొనుగోళ్లు 14 శాతం వృద్ధి చెందాయి. ఇక, ప్రభుత్వ రంగ చమురు కర్మాగారాలు కూడా రష్యా ముడిచమురు దిగుమతులను గణనీయంగా పెంచాయి. గతేడాది నవంబర్ నుంచి రష్యా చమురు దిగుమతులను నిలిపివేసిన న్యూ మంగుళూరు, విశాఖపట్నం రిఫైనరీలు ఈ ఏడాది మార్చి నుంచి తిరిగి మొదలుపెట్టాయి. మే నెలలో భారీగా పెంచాయి

ఇక, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తున్న భారత్, తుర్కియే, బ్రూనై, జార్జియా.. ఇతర దేశాలకు 641 మిలియన్ యూరోల విలువైన చమురును ఎగుమతి చేశాయి (తీుఖుఎవ). ఐరోపా, ఆస్ట్రేలియా, అమెరికా, న్యూజిలాండ్ దేశాలు ఈ చమురును దిగుమతి చేసుకున్నాయి. రిలయన్స్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీ నుంచి అమెరికాకు ముడి చమురు ఎగుమతి జరిగింది.






## వ్యాయామం చేసే సమయంలో నీళ్లను తాగవచ్చా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

కొంతమంది వ్యాయామం చేస్తున్న సమయంలో నీరు తాగితే పొట్ట బరువుగా అనిపిస్తుందని లేదా పనితీరు తగ్గుతుందని భావిస్తారు. అందువల్ల వర్కౌట్ పూర్తయ్యే వరకు నీరు తాగకుండా ఉండేందుకు ప్రయత్నిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య నీరు తాగడంలో కాదు, ఒకేసారి ఎక్కువ మొత్తంలో వేగంగా తాగడంలో ఉంటుంది. ఒకేసారి అధికంగా నీరు తాగితే అసౌకర్యం కలుగుతుంది. కానీ వ్యాయామం మొత్తం సమయంలో కొద్దికొద్దిగా నీరు తాగడం ఉత్తమ పద్ధతిగా సూచిస్తున్నారు.

**హైడ్రేషన్ ఎందుకు అవసరం..?**

వ్యాయామం చేస్తున్నప్పుడు శరీరం అధిక శక్తిని వినియోగిస్తుంది. ఈ ప్రక్రియలో శరీర ఉష్ణోగ్రత పెరగడంతో చెమట ద్వారా వేడిని బయటకు పంపించి శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. అయితే చెమటతోపాటు శరీరంలోని ద్రవాలు కూడా బయటకు వెళ్తాయి. అందుకే వ్యాయామ సమయంలో సరైన హైడ్రేషన్ చాలా ముఖ్యం. అయినప్పటికీ, వర్కౌట్ మధ్యలో నీరు తాగడం మంచిదేనా అనే సందేహం చాలామందిలో ఉంటుంది.

వ్యాయామ సమయంలో హైడ్రేషన్ ఎందుకు అవసరమనే ప్రశ్నకు సమాధానం చాలా సులభం. శరీరం చెమట ద్వారా ద్రవాలను కోల్పోతుంది. ఆ ద్రవాలను తిరిగి భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. స్వల్ప స్థాయి డీహైడ్రేషన్ కూడా శారీరక పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల స్టామినా తగ్గడం, కండరాల శక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, కండరాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డీహైడ్రేషన్ ప్రభావం కేవలం అలసటకే పరిమితం కాదు. ఇది పరోక్షంగా గాయాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

## హెల్తీ ఫుడ్ నిజంగానే అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలను అందిస్తాయా..?

### నిపుణులు ఏమంటున్నారు..?

వెల్‌నెస్ ట్రెండ్‌లో హెల్తీ ఫుడ్ అనే పేరుతో మార్కెట్లోకి వస్తున్న ఎన్నో ఆహార పదార్థాలు ప్రజాదరణ పొందుతున్నాయి. ప్రోటీన్ బార్లు, ఫ్లేవర్డ్ యోగర్టులు, సూపర్‌ఫుడ్ స్మూతీలు, విత్తనాలు, సప్లిమెంట్లతో నిండిన పానీయాలు ఆరోగ్యకరమైన ఎంపికలుగా ప్రచారం పొందుతున్నాయి. అయితే, పేగుల ఆరోగ్యానికి వస్తే ప్రతి హెల్తీ ఆహారం అందరికీ ఒకే విధంగా ప్రయోజనం చేకూర్చదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి వ్యక్తి శరీరంలోని మైక్రోబయోమ్ భిన్నంగా ఉండటంతో ఆహారాలపై ప్రతిస్పందన కూడా వేరుగా ఉంటుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు నివసిస్తుంటాయి. ఇవి రోగనిరోధక శక్తి, జీవక్రియలు, వాపు నియంత్రణ వంటి అనేక కీలక ప్రక్రియలను ప్రభావితం చేస్తాయి. అందుకే ఒకరికి మేలు చేసే ఆహారం మరొకరికి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఆరోగ్యకరమని ప్రచారం చేసే ఆహార పదార్థాలు అందరికీ సమానంగా ప్రయోజనకరమని భావించడం ప్రస్తుతం ఉన్న అతిపెద్ద అపోహగా నిపుణులు చెబుతున్నారు.



**ప్యాకేజ్డ్ హెల్తీ ఫుడ్స్..**

ముఖ్యంగా ప్యాకేజ్డ్ హెల్త్ ఫుడ్స్‌లో ఉండే కొన్ని పదార్థాలు జీర్ణవ్యవస్థకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది.ాగర్ట్‌లలో ఎమల్సిఫైయర్లు, గమ్స్, షుగర్ ఆల్కహాల్స్, ప్రిజర్వేటివ్స్ వంటి పదార్థాలు ఉంటాయి.

## గుండె సమస్యలు ఉంటే మహిళల్లో కనిపించే లక్షణాలు ఇవే..

**పురుషులకు భిన్నంగా ఉంటాయి..**

గుండెపోటు లక్షణాలు అంటే చాలా మందికి వెంటనే గుర్తుకు వచ్చేది తీవ్రమైన ఛాతి నొప్పి. అయితే మహిళల్లో గుండెపోటు ఎల్లప్పుడూ అలాంటి స్పష్టమైన సంకేతాలతోనే వస్తుందనుకోవడం పొరపాటు. కొన్నిసార్లు లక్షణాలు చాలా నిశ్శబ్దంగా, సాధారణ అలసట, అజీర్ణం, ఒత్తిడి లేదా శారీరక బలహీనతలా కనిపిస్తాయి. దీంతో చాలామంది మహిళలు వాటిని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఈ సంకేతాలను ముందుగానే గుర్తించడం ప్రాణాలను కాపాడుతుంది. నిపుణుల ప్రకారం, గుండెపోటు వల్ల మహిళల్లో మరణాలు అన్ని రకాల క్యాన్సర్ల కారణంగా కలిగే మరణాల కంటే ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ, లక్షణాలు సాంప్రదాయ హెచ్చరికలతో సరిపోలకపోవడం వల్ల చాలా సందర్భాల్లో సమస్యను ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అందుకే మహిళలు గుండెపోటుకు సంబంధించిన అసాధారణ సంకేతాలపై అవగాహన కలిగి ఉండటం అవసరం.

**అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది..**

గుండెపోటుకు ముందు కనిపించే ముఖ్యమైన లక్షణాల్లో అసాధారణ అలసట ఒకటి. ఇది సాధారణంగా రోజంతా పని చేసిన తర్వాత కలిగే అలసటలా ఉండదు. కొన్ని రోజుల నుంచి లేదా వారాల ముందే మొదలై, చిన్న చిన్న పనులు కూడా భారంగా అనిపించేలా చేస్తుంది. ఇంతకు ముందు సులభంగా చేసిన పనులు కూడా చేయలేనంతగా శక్తి తగ్గిపోతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా ఆహారం తీసుకున్నా ఈ అలసట తగ్గకపోవడం ప్రత్యేక లక్షణంగా చెప్పవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా మరో హెచ్చరిక సంకేతం. మెట్లు ఎక్కడం, సరుకులు మోసుకెళ్లడం వంటి సాధారణ పనుల సమయంలో కూడా ఊపిరి సరిగా అందదు.



INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
సోమవారం 15- 06- 2026

# మీనాక్షి చౌదరి పేరుతో సైబర్ మోసం..

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తాజాగా తన పేరుతో జరుగుతున్న సైబర్ మోసంపై స్పందిస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. సోషల్ మీడియా విస్తరణతో పాటు సెలబ్రిటీల పేర్లను, ఫోటోలను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, తాజాగా మీనాక్షి కూడా అలాంటి ఒక ఫేక్ అకౌంట్ వ్యవహారానికి గురయ్యారు. కొంతమంది కేటుగాళ్లు మీనాక్షి చౌదరి పేరు, ఫోటోలు మరియు ఒక ఫోన్ నంబర్‌ను ఉపయోగించి ఇండస్ట్రీ వర్గాలు, అభిమానులు, సాధారణ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఈ విషయం హీరోయిన్ దృష్టికి రావడంతో వెంటనే సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఆ నకిలీ నంబర్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్లను షేర్ చేస్తూ కీలక హెచ్చరిక జారీ చేశారు.



ఈ నంబర్ నుంచి ఎవరికైనా కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే దయచేసి నమ్మకండి. అది నా అధికారిక నంబర్ కాదు. వెంటనే ఆ నంబర్‌ను రిపోర్ట్ చేయండి అంటూ మీనాక్షి అభిమానులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చిన నెటిజన్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సెలబ్రిటీల పేర్లను ఉపయోగించి మోసాలు చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. 'ఫెమినా మిస్ ఇండియా 2018' రన్నరప్‌గా నిలిచిన మీనాక్షి చౌదరి, మోడలింగ్ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న తర్వాత సినీ రంగంలోకి అడుగుపెట్టారు. 2021లో విడుదలైన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తొలి సినిమాతోనే తన అందం, నటనతో ఆకట్టుకున్నారు.

# అరుదైన రత్నం నువ్వే..

## శ్రీలీలపై మిహికా బజాజ్ ఎమోషనల్ పోస్ట్ వైరల్!

టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో మార్మోగుతోంది. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు ఆమెకు బర్త్‌డే విషెస్ చెబుతుండగా, హీరో రానా దగ్గుబాటి సతీమణి మిహికా బజాజ్ చేసిన ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీలీలను తన "ఫేవరెట్ గర్ల్" అంటూ సంబోధించిన మిహికా, ఆమె వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, మంచితనంపై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిహికా, ఆమెను కేవలం విజయవంతమైన నటిగానే కాకుండా గొప్ప మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు.ప్రతి రోజూ నీ చుట్టూ ఉన్నవారికి నువ్వు స్ఫూర్తిగా నిలుస్తావు. నీ కష్టపడే తత్వం, పని పట్ల అంకితభావం అందరికీ తెలిసిన విషయమే. కానీ నీలోని దయ, కరుణ, నిస్వార్థమైన ప్రేమ నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెడతాయి అంటూ మిహికా భావోద్వేగంగా రాసుకొచ్చారు. అంతేకాకుండా శ్రీలీలను అరుదైన రత్నం గా అభివర్ణిస్తూ, ఆమె లాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు.



# ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# అభిమానుల తాకిడిలో ఇబ్బంది పడిన రష్మిక..

సినీ తారలపై అభిమానుల ప్రేమ ఒక్కోసారి హద్దులు దాటుతుంటుంది. తమ అభిమాన హీరో, హీరోయిన్‌ను ఒక్కసారి దగ్గరగా చూడాలని, షేక్‌హ్యాండ్ ఇవ్వాలని, ఫోటో దిగాలని అభిమానులు ఉత్సాహం చూపించడం సహజమే. అయితే కొన్నిసార్లు అదే అభిమానం స్టార్స్‌కు ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తుంది. తాజాగా పుణెలో జరిగిన ఓ సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌లో అలాంటి సంఘటనే చోటుచేసుకుంది. బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు రష్మిక మందన్న, కృతి సనన్ కలిసి పాల్గొన్న కార్యక్రమంలో అభిమానుల భారీ రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా జరిగిన ఒక ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా కృతి సనన్ ప్రదర్శించిన స్పందన నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.పుణెలోని ఓ ప్రముఖ హోటల్‌లో 'కాక్‌టెయిల్ 2' సినిమా ప్రమోషనల్ ఈవెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. స్టార్స్‌ను దగ్గరగా చూడాలనే ఉత్సాహంతో చాలామంది ముందుకు రావడంతో పరిస్థితి క్రమంగా అదుపుతప్పింది. ఈవెంట్ ముగిసిన తర్వాత షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ బయటకు వస్తుండగా అభిమానులు ఒక్కసారిగా వారివైపు దూసుకొచ్చారు. షేక్‌హ్యాండ్ ఇవ్వాలనే పేరుతో పలువురు దగ్గరికి చేరుకోవడానికి ప్రయత్నించగా, భద్రతా సిబ్బంది వారిని నియంత్రించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ గందరగోళంలో రష్మిక మందన్నకు అసౌకర్యంగా మారిన పరిస్థితులు కనిపించాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల ప్రకారం, కొందరు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఆమెకు మరీ దగ్గరగా వెళ్లే ప్రయత్నం చేశారు. ఒక వ్యక్తి షేక్‌హ్యాండ్ పేరుతో హద్దులు దాటేలా ప్రవర్తించాడనే వ్యాఖ్యలు కూడా నెటిజన్ల నుంచి వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితిని గమనించిన కృతి సనన్ వెంటనే స్పందించారు. రష్మిక చుట్టూ రక్షణగా నిలబడి, ఆమెకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ముందుకు తీసుకెళ్లారు. ఒక స్నేహితురాలిలా, పెద్దక్కలా వ్యవహరించిన కృతి తీరు అక్కడ ఉన్న వారిని ఆకట్టుకుంది. వైరల్ అవుతున్న వీడియోల్లో కృతి సనన్ రష్మికను తన చేతులతో కవర్ చేస్తూ, అభిమానుల తాకిడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకువెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించడంతో నెటిజన్లు కృతిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# నేను గే కాదు..

## ఆ వార్త పూర్తిగా అబద్ధం ...

బాలీవుడ్ నటి మౌనీ రాయ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ పుకారుపై తాజాగా స్పందించారు. 'నేను గే' అని బహిరంగంగా ప్రకటించానంటూ గతంలో ప్రచారంలోకి వచ్చిన వార్తలపై ఆమె స్పష్టత ఇస్తూ, అవి తన కెరీర్‌లో విన్న అత్యంత విచిత్రమైన పుకార్లలో ఒకటని వ్యాఖ్యానించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మౌనీ రాయ్, తాను ఎప్పుడూ అలాంటి ప్రకటన చేయలేదని, ఆ వార్త పూర్తిగా కల్పితమని చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కొన్ని కథనాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. నిజం కాని విషయాలు ఎంత వేగంగా వ్యాపిస్తాయో ఈ ఘటన మరోసారి నిరూపించిందని అన్నారు.

సెలబ్రిటీ జీవితంలో పుకార్లు, తప్పుడు ప్రచారాలుసాధారణమైపోయాయని మౌనీ చెప్పారు. సోషల్ మీడియా యుగంలో ఎవరికైనా సంబంధించిన నిర్ధారణ లేని సమాచారం క్షణాల్లో లక్షల మందికి చేరుతుందని పేర్కొన్నారు. అయితే అలాంటి ప్రతి ఆరోపణకు లేదా ప్రతి పుకారుకు స్పందించడం సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు.ప్రారంభంలో ఇలాంటి వార్తలు బాధించేవి. కానీ కాలక్రమేణా వాటిని ఎలా హ్యాండిల్ చేయాలో నేర్చుకున్నాను. ఇప్పుడు నా దృష్టంతా నా పని, నా కెరీర్‌పైనే ఉంటుంది. ప్రతి గాసిప్‌కు సమాధానం చెప్పడం కంటే నా పనితోనే సమాధానం ఇవ్వడం మంచిదని భావిస్తాను అని మౌనీ వెల్లడించారు. మౌనీ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రమాదంపై మరోసారి చర్చకు దారితీశాయి. ఆమె మాట్లాడుతూ, సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వార్తను వెంటనే నమ్మేయకుండా, దాని నిజానిజాలను పరిశీలించాలని అభిమానులకు సూచించారు. ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితం, సంబంధాలు లేదా వ్యక్తిత్వానికి సంబంధించిన విషయాలను ధృవీకరణ లేకుండా ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రముఖుల విషయంలో వచ్చే అనేక కథనాలు వాస్తవాల కంటే ఊహాగానాలపైనే ఆధారపడుతుంటాయని అన్నారు. టెలివిజన్ రంగంలో తన కెరీర్‌ను ప్రారంభించిన మౌనీ రాయ్, తరువాత బాలీవుడ్‌లో కూడా గుర్తింపు సంపాదించారు. పలు సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా అభిమానులను

